JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

RNI NO.TGTEL/25/A5224
# జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

JORDAR NEWS
విన్న అవినీతి అంతం - అదే మా పంతం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల్లో జోర్దార్ దినపత్రికలో పనిచేయుటకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
9848811424

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 249 ఆదివారం, సెప్టెంబర్ 27 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

# ఇరవై ఏళ్లుగా బడి ముఖం చూడని ఉపాధ్యాయుడు.

**అసిస్టెంట్ నుండి అధికారి దాక అన్నీ తానే**
**ప్రస్తుతం ఓపెన్ స్కూల్, ఉల్లాస్ గా ద్విపాత్రాభినయం**




(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)
బతకలేని బడిపంతులు అనేది ఒకనాటి మాట, బెల్లు(బడిగంట) - బిల్లు(జీతం) వరకే ఉపాధ్యాయులు పరిమితం అన్నది నిన్నటిమాట. ఈ రెండిటికి బిన్నంగా ఏకంగా గత ఇరవైయేళ్ళుగా బడిగంట పట్టని వినక, బిల్లు మాత్రం టంచన్ గా పొందుతున్న ఓ ఉపాధ్యాయుని బాగోతం వరంగల్ జిల్లాలో బయటపడింది. విద్యాహక్కు చట్టానికి విరుద్దంగా జిల్లా విద్యాశాఖాది కార్యాలయాల్లో అలవాటు పడిన ఉపాధ్యాయులు చాలామంది బడి మొఖం చూడడానికి ఇష్టపడడం లేదనడానికి ఇదో ఉదాహరణ.

ఉమ్మడి వరంగల్ జిల్లా లో సమగ్రశిక్ష కార్యాలయంలో గత ఇరవైఏళ్ళకితం బందు ప్రీతితో సెక్టోరియల్ అధికారులకు అసిస్టెంట్ గా అవతారం ఎత్తిన ఓ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు ప్రస్తుతం పదోన్నతి పొంది కూడా వివిధ అవతారలతో జిల్లా కార్యాలయాన్ని పట్టుకొని వేలాడుతున్నాడు. కార్యాలయాన్ని వదిలి వెళ్లలేక పోతున్నాడు. జిల్లా అధికారులను మచ్చిక చేసుకొని, సెసెక్టోరియల్ అధికారులకు అసిస్టెంట్ గా కొన్ని సంవత్సరాలు, ఆతరువాత వరంగల్ జిల్లాలో అసిస్టెంట్ డీసీఏబీ సెక్రటరీగా అవతారం ఎట్టి మరికొంతకాలం సదరు ఉపాధ్యాయుడు కొనసాగాడు. ఆ తరువాత బదిలీ పైన వెళ్లడంతో అతితక్కువ కలం మహబూబాబాద్ జిల్లాలో పనిచేసి, సౌజ్ బదిలీల్లో భాగంగా జిల్లా కేంద్రానికి సమీపాన పాఠశాలలో తిష్టవేసాడు. కొంతకాలానికే పదోన్నతులు రావడంతో అది వొదులుకోలేక రాయపర్తి మండలం లోని పాఠశాలకు స్కూల్ అసిస్టెంట్ గా వెళ్లడం జరిగింది. స్వతహాగా జిల్లాకేంద్రానికి దూరం వెళ్లలేని సదరు ఉపాధ్యాయుడు ఏకంగా జిల్లాలో ఉల్లాస కోఆర్డినేటర్ గా మరోసారి జిల్లా కార్యాలయంలో పూర్తి సమయం ఉంటున్నట్టు అధికారులను మెప్పించి తన స్వంత పనులు చేసుకున్నాడు. నిజానికి ఉల్లాస కోఆర్డినేటర్గా జిల్లాలోని సెకండరీ గ్రేడ్ టీచర్లను నియమించాల్సి ఉన్న అందుకు విరుద్ధంగా తాను చేరడం జరిగింది. ఇంతలో జిల్లా కార్యాలయంలో అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ పోస్ట్ ఖాళీ కావడంతో దాని పైన కూడా ఇతని కన్ను పడింది. ఇంకేముంది ఏకంగా సెకండరీ గ్రేడ్ టీచర్లకే చెందాల్సిన అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఆర్డరును దక్కించుకున్నాడు. చివరకు ఇది నిబంధనలకు విరుద్ధమని ట్రేసరి అధికారులు అధికారులు స్పష్టం చేయడంతో తిరిగి ఉల్లాస్ కోఆర్డినేటర్ గా సెటిల్ అయ్యాడు. ప్రస్తుతం జిల్లా కార్యాలయంలో డి ఎస్ ఓ పోస్ట్ ఖాళీ కావడంతో దానికి కూడా ప్రయత్నించి బెంగపడ్డాడు. ఇంకేముంది జిల్లాలో ఏకంగా అకడమిక్ మానిటరింగ్ అధికారి పోస్ట్ కావాలని అధికారులకు పేచీలు పెడుతున్నాడు. జిల్లాలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కూడా తానేనని పాఠశాలకు వెళ్లకుండా, కార్యాలయం లోనే తిష్ట వేసాడు. జిల్లాలో ని ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికినీ అతనిని కొనసాగిస్తూ అక్కడ విద్యార్థులకు నష్టం చేస్తున్నారు. మొత్తంగా గత 20 ఏళ్లుగా పాఠశాల ఆవరణలో అడుగు పెట్టకుండా, విద్యాహక్కు చట్టానికి విరుద్దంగా సదరు పాఠశాలలో ఒకటే పోస్ట్ ఉన్నప్పటికినీ పాఠశాలకు వెళ్లకుండా కార్యాలయంలోనే తిష్టవేయడం అతనికే చెందింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ మేడం పలు మాటలు మందలించి పాఠశాలకు పంపిన ఎదో సాకుతో కార్యాలయంలోనే ఉంటున్నాడు. పాఠశాలకు వెళ్లకుండా జీతం పోయిండుతున్న ఈ ఉదంతం పైన విద్యార్థి సంఘాలు, సామజిక సంఘాలు పైఅధికారులకు పిర్యాదు చేయడం తో పటు, మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేసినట్టు తెలిసింది.

# తరబడి పోస్టులు భర్తీ చేయక ఇబ్బందులు




**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి**
తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా సహాయ కార్యదర్శి, అకౌంటెంట్, సూపరింటెండెంట్ కేడర్ నుంచి ఎంపిక గ్రేడ్ కార్యదర్శి వరకు పలు స్థాయిల్లో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు శాఖకు సంబంధించిన కేడర్ వారీ వివరాలు వెల్లడిస్తున్నాయి. మార్కెట్లకు మంజూరైన పోస్టులు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయకపోవడంతో పరిపాలనా వ్యవహారాలపై ప్రభావం పడుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. సహాయ కార్యదర్శి, అకౌంటెంట్, సూపరింటెండెంట్ కేడర్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 248 పోస్టులు మంజూరు కాగా, 82 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ప్రస్తుతం 166 మంది సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. మరోవైపు కార్యదర్శి కేడర్లలోనూ పలు మార్కెట్లకు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొనబడింది. దీంతో ఉన్న సిబ్బందిపైనే అదనపు పనిభారం పడుతున్న పరిస్థితి నెలకొంది. రైతుల పంటల కొనుగోళ్లు, మార్కెట్ నిర్వహణ, పరిపాలనా పనులు, రికార్డుల నిర్వహణ వంటి కీలక బాధ్యతలు ఉన్న వ్యవసాయ మార్కెట్లలో సిబ్బంది కొరత కొనసాగడం సమస్యగా మారింది. ఏళ్ల తరబడి ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా కొనసాగించడం వల్ల మార్కెట్ వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం ఖాళీ పోస్టుల వివరాలను సమీక్షించి, అవసరమైన చోట సిబ్బందిని నియమించి మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుతున్నారు.

# జైలుకెళ్లిన వారికి హనుమకొండలో పోస్టింగులా?

- **మారుమూల ప్రాంతాలకు బదిలీ చేయాల్సిన వారిని నగర నడిబొడ్డున ఎలా నియమించారు?ఇంటర్ బోర్డులో బదిలీ నిబంధనలకు తూట్లు.. యూనియన్ నాయకులు, అధికారుల పాత్రపై ఆరోపణలు**
- **లైంగిక వేధింపుల ఫిర్యాదుపైనా చర్యలు లేవంటూ విద్యార్థి సంఘాల ఆగ్రహం**




(హైదరాబాద్/హనుమకొండ, జోర్దార్ ప్రతినిధి)
తప్పు చేసిన ఉద్యోగులకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సింది పోయి, వారికి అనుకూలమైన ప్రాంతాల్లో పోస్టింగులు కల్పిస్తున్నారనే ఆరోపణలు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖలో కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా గతంలో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొన్న, కేసులు నమోదైన లేదా జైలుకు వెళ్లిన ఉద్యోగులకు మారుమూల ప్రాంతాల్లో విధులు కేటాయించాల్సి ఉండగా.. హనుమకొండ వంటి ప్రధాన ప్రాంతాల్లో పోస్టింగులు ఎలా లభిస్తున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**మారుమూల ప్రాంతాలకు బదులు నగరంలో పోస్టింగ్ ఎందుకు?**
ఆసిఫాబాద్, మహాదేవపూర్, దహేగాం, లోకేశ్వరం వంటి మార ుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉన్న వారికి హనుమకొండలోని కళాశాలల్లో పోస్టింగులు కల్పించ డంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బదిలీల్లో నిబంధనలు, శిక్షాత్మక బదిలీల ఉద్దేశ్యం పక్కదారి పడుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.తప్పు చేసిన వారికి నిబంధనల ప్రకారం చర్యలు.. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అనుకూల పోస్టింగులు ఉండాలన్న సాధారణ సూత్రానికి భిన్నంగా కొందరికి ప్రత్యేక వెసులుబాట్లు కల్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**యూనియన్లు.. అధికారుల పాత్రపై ఆరోపణలు**
ఇంటర్మీడియట్ బోర్డులోని కొందరు అధికారులు, కొన్ని ఉద్యోగ సంఘాల నాయకులు బదిలీల వ్యవహారంలో జోక్యం చేసుకు ంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు అనుకూల పోస్టింగులు ఇప్పించేందుకు కొందరు మధ్యవర్తిత్వం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.లక్షల రూపాయల లావాదేవీలు జరిగాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నప్పటికీ, వాటికి సంబంధించిన ఆధారాలు అధికారికంగా వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని విద్యార్థి ల నాయకులు కోరుతున్నారు.

**హనుమకొండ కళాశాలలో ఆరోపణల కలకలం**
హనుమకొండలోని ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఓ లెక్చరర్‌పై ఈ నెల 10న ఓ విద్యార్థినికి సంబంధించిన లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చినట్లు సమాచారం. బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటికీ కళాశాల స్థాయిలో స్పందన సరిగా లేదని ఆరోపణలు రావడంతో విషయం చర్చనీయాంశంగా మారింది.విద్యార్థినుల భద్రతకు బాధ్యత వహించాల్సిన కళాశాల యాజమాన్యం ఫిర్యాదులపై వెంటనే స్పందించాల్సి ఉండగా, కేసును తొక్కిపెట్టేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**తప్పు చేసిన వారిపై చర్యలు ఎక్కడ?**
విద్యార్థుల భద్రత విషయంలో రాజీకి తావులేదని చెప్పే అధికారులు.. తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల విషయంలో ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు బదిలీ నిబంధనలు, మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు కీలక ప్రాంతాల్లో పోస్టింగులు ఇవ్వడంపై సమగ్ర విచారణ అవసరమని డిమాండ్ చేస్తున్నాయి.

**బదిలీలపై సమగ్ర విచారణకు డిమాండ్**
ఇంటర్మీడియట్ బోర్డులో ఇటీవల జరిగిన బదిలీలను పూర్తిగా పరిశీలించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు ఎవరి సిఫారసుతో పోస్టింగులు ఇచ్చారు? బదిలీ ఉత్తర్వులు ఏ నిబంధనల ప్రకారం జారీ చేశారు? పోస్టింగ్‌ల వెనుక ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేయడంలో తెలంగాణ అగ్రస్థానం!

**కేంద్ర యూరియా యాప్‌తో రైతులకు చుక్కలు..**
**ప్రోత్సాహకాల కోసం ఉరుకులాట.. రూ.600 కోట్లకుపైగా కేంద్ర నజరానా!**

జోర్దార్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్
తెలంగాణ: యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ విధానంతో రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందక అవస్థలు పడుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీని పర్యవేక్షించేందుకు తీసుకొచ్చిన యాప్‌లో సాంకేతిక సమస్యలు, నమోదు ప్రక్రియలో ఇబ్బందులు రైతులకు తలనొప్పిగా మారుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యాప్‌లో వివరాలు నమోదు చేయడం, సరఫరా ప్రక్రియను పూర్తి చేయడం వంటి అంశాలతో క్షేత్రస్థాయిలో సిబ్బందికి సైతం ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది.

**ప్రోత్సాహకాల కోసం ఉరుకులాట?**
యాప్ ద్వారా యూరియా పంపిణీ ప్రక్రియను నిర్వహించడంలో క్షేత్రస్థాయి సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతోందని సమాచారం. మరోవైపు రైతులకు సరైన సమయంలో యూరియా అందకపోవడంతో వారి నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సిబ్బంది తలలు పట్టుకుంటున్న పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల నేపథ్యంలో యాప్ ఆధారిత ప్రక్రియపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మాత్రం పరిష్కారం కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**రూ.600 కోట్లకుపైగా కేంద్ర నజరానా**
యూరియా పంపిణీ వ్యవస్థలో కేంద్రం నుంచి ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్లకుపైగా ప్రోత్సాహకాలు అందినట్లు సంబంధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే కేంద్ర ప్రోత్సాహకాలపై చూపుతున్న శ్రద్ధ రైతులకు ఎరువులు సకాలంలో అందించడంపైనా ఉండాలని రైతులు కోరుతున్నారు.పంటల సాగు కీలక దశలో యూరియా అందకపోతే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో పాటు, యూరియా సరఫరా వ్యవస్థను సులభతరం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి యాప్ సమస్యలను పరిష్కరించి, క్షేత్రస్థాయి సిబ్బందిపై ఒత్తిడి తగ్గించి, రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రైతు సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

# పుట్ట రాజమ్మ మృతికి

## హసన్‌పర్తి విలేకరుల సంతాపం



**హసన్‌పర్తి, జోర్దార్ ప్రతినిధి:**హసన్‌పర్తి మండలం 65వ డివిజన్ సుబ్బయ్యపల్లెకు చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్ట రవి మాదిగ తల్లి పుట్ట రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న హసన్‌పర్తి మండల విలేకరులు శనివారం పుట్ట రవి మాదిగ స్వగృహానికి వెళ్లి పుట్ట రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతరం పుట్ట రవి మాదిగ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మీడియా కమిటీ ప్రధాన కార్యదర్శి గరిగె శ్రీనివాస్, జర్నలిస్టులు తంగెళ్లపల్లి సాంబమూర్తి,ఎర్ర కుమార స్వామి,వేల్పుల ఓదేలు,సింగారపు బాబు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ రాములవారి ఆలయంలో

## అన్నదానం



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**మహాలయ పౌర్ణమి సందర్భంగా శాంతినగర్‌లోని శ్రీ రాములవారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు, యువకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం



**హుజూరాబాద్, జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజూరాబాద్ ఏరియా హాస్పిటల్ వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి 131వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. కిషన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాజపల్లి సర్పంచ్ కట్టుకూరి మల్లారెడ్డి, కౌన్సిలర్లు భారతి, పుణ్యలత, సొల్లు సునీత, మొగిలి, సమ్మయ్య, బండ సింధుజ, బండ నరేష్, శ్రీనివాస్, రజక సంఘం నాయకుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, రామారపు రాధ, భూలక్ష్మి, వేల్పుల రత్నం, జనార్ధన్, సొల్లు బాబు, కోయల్కర్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్, సుంకరి రాజమౌళి, మున్సిపల్ జవాన్ ప్రతాపరాజు, కొలిపాక రమేష్,రామారావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సహారా బాధితులకు

## సొమ్ము వెంటనే చెల్లించాలి



**హసన్ పర్తి జోర్దార్ ప్రతినిధి:**సహారా ఇండియా సంస్థలో తమ కష్టార్జితాన్ని డిపాజిట్ చేసి మోసపోయిన బాధితులకు వెంటనే సొమ్ము చెల్లించాలని సహారా బాధితుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శనివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ సమీపంలో సహారా బాధితులు, ఏజెంట్లు కలిసి ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సహారా ఇండియాలో పెట్టుబడులు పెట్టిన డిపాజిటర్లకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని జాతీయ బ్యాంకుల ద్వారా వారి పూర్తి సొమ్మును వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని కోరారు.ఏళ్లుగా తమ డబ్బు కోసం ఎదురుచూస్తున్న బాధితుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.డిపాజిటర్లకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# ఏఐ స్టెతస్కోప్‌తో హార్ట్ చెకప్

## ప్రపంచ హృదయ దినోత్సవానికి ఏర్పాట్లు




**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**వడ్డేపల్లి మున్సిపాలిటీ 7వ వార్డు జమ్మలమడుగు ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 29న నిర్వహించనున్న ప్రపంచ హృదయ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. బీసీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ, 7వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ విజయభాస్కర్ కలిసి కలెక్టర్‌ను ఆహ్వానించారు. డాక్టర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఏఐ స్టెతస్కోప్ ద్వారా హార్ట్ చెకప్ నిర్వహించనున్నారు. హృదయ సంబంధిత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏఐ స్టెతస్కోప్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.
కార్యక్రమంలో కౌన్సిలర్లు తిమ్మప్ప, డాక్టర్ విజయభాస్కర్, నాగరాజు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల గౌరవం సమాజం బాధ్యత



■ ఎస్పీ శ్రీనివాసరావు

**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026 సందర్భంగా నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వయోవృద్ధుల హక్కులు, రక్షణ, సంక్షేమానికి సంబంధించిన సమాచార సంచికను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వయోవృద్ధులను గౌరవించడం,వారి భద్రతకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చట్టపరమైన హక్కులు, అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వయోవృద్ధులను నిర్లక్ష్యం చేయడం, వేధింపులకు గురిచేయడం వంటి చర్యలను సహించబోమని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయోవృద్ధుల రక్షణ,సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సమాచార సంచికలను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి డి.సునంద, గద్వాల సీఐ టంగుటూరి శ్రీను,డీసీపీవో బి. నర్సింహులు, మహిళా,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

● ఆర్జీత్రీ జి.యం.



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని జి.యం కార్యాలయం నందు స్వర్గీయ చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరై స్వర్గీయ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రైతుల హక్కుల కోసం పోరాడిన వీరనారి అని, ఆమె జీవితం మనకు స్ఫూర్తి, త్యాగం మనకు మార్గదర్శనం కావాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన ధైర్య సాహసాల పాత్రను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం యం.రామ్మోహన్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, విభాగదిపతులు బి.సుదర్శనం, బి.టి.మురళీకృష్ణ, ఎస్. రవికుమార్, కె.ఐలయ్య, అఫ్సర్ పాషా, ఆర్.రాజేశ్వరి, యండి.ఆసిఫ్ యాసిన్‌లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి

## భావితరాలకు ఆదర్శం



**సైదాపూర్, జోర్దార్ ప్రతినిధి:**సైదాపూర్ మండలంలోని రాయికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను సర్పంచ్ చాడ అఖిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి హుజురాబాద్ ఏసీపీ మాధవి, సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి, సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె ధైర్యసాహసాలు, భూపోరాటం తెలంగాణ ప్రజలకు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలకాని మమత, వార్డు సభ్యులు, రజక సంఘం నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు




**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**వడ్డేపల్లి మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ, కమిషనర్ అశోక్‌రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, ఆత్మ గౌరవం కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని మంజుల ధర్మ అన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం, మహిళల ఆత్మగౌరవం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నంబీ జయశ్రీ, విజయభాస్కర్, రజక సంఘం నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టూరిజం డే సందర్భంగా

## ఫుడ్ ఫెస్టివల్



**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిది:**హుజురాబాద్ పట్టణంలోని ఎస్సార్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో వరల్డ్ టూరిజం డే సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు హాజరై విద్యార్థులు నిర్వహించిన వరల్డ్ వండర్స్, క్యూలినరీ కాంపిటీషన్, కాక్టెయిల్స్--మాక్‌టెయిల్స్, ఫ్లవర్ అరేంజ్‌మెంట్స్, టవల్ ఆర్ట్స్‌ను పరిశీలించారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం కళాశాల చైర్మన్ అనూష రెడ్డి, డైరెక్టర్ శ్రీజ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పర్యాటకం అంటే కేవలం ప్రదేశాలను సందర్శించడం మాత్రమే కాకుండా.. ఆయా ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, ఆహార సంప్రదాయాలను తెలుసుకోవడమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సొల్లు సునీత బాబు, సందమల్ల పుణ్య బాబు, కొండ ప్రశాంతి మురళి, రాజేశ్వర్ రెడ్డి, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమకొండలో మల్టీ లెవెల్ పార్కింగ్‌కు కసరత్తు

**హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:**హనుమకొండ నగరంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి మల్టీ లెవెల్ కారు పార్కింగ్ ఏర్పాటు చేయడంపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న,సిటీ ప్లానర్ రవీంద్ర రెడేకర్‌తో కలిసి కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రతిపాదనలను పరిశీలించారు.అశోక జంక్షన్ సమీపంలోని మున్సిపల్ స్థలంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న కన్సల్టెంట్ ప్రతినిధులు పార్కింగ్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ పార్కింగ్ అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్ రద్దీ, వాహనాల పార్కింగ్ సమస్యలు తగ్గే అవకాశం ఉందని సమావేశంలో పేర్కొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
ఆదివారం,
సెప్టెంబర్ 27 2026



# అన్యాయాలపై ప్రతి మహిళ చాకలి ఐలమ్మలా పోరాడాలి




■ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి

**కమలాపూర్, జోర్దార్ ప్రతినిధి:**భూమి,భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి మహిళ అన్యాయాలు, అవినీతిపై గళమెత్తాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ పిలుపునిచ్చారు.

కమలాపూర్ మండల కేంద్రంలో శనివారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై మధు, సర్పంచులు కళా ధర్,రాజు, కాంగ్రెస్ నాయకులు బాలసాని రమే ష్,మాట్ల రమేష్, పోడేటి బిక్షపతి, పుల్ల శోభ న్,కొలిపాక శంకర్, వైనాల సాంబయ్య, ధర్మల సదానందం, బాలాపూర్ కనకరత్నం, పుల్ల ఐలయ్య, జన్ను బిక్షపతి, రజక సంఘం నాయకులు మెరుపురి విజయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ హామీతో సద్దుమణిగిన గణేష్ నిర్వాహకుల ఆందోళన




**ఆదిలాబాద్ జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గణేష్ మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆందోళన చేపట్టారు. నిమజ్జన శోభాయాత్రలో బ్యాండ్ బృందంపై పోలీసులు దాడి చేశారని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు వారికి మద్దతు ప్రకటించడంతో గణేష్ విగ్రహ వాహనాలను రోడ్డుపై నిలిపివేశారు. దీంతో సుమారు మూడు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని నిరసనకారులతో మాట్లాడారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం ఉదయం 7 గంటల తర్వాత గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.

# హరిపురంలో వికసిత్ భారత్ గ్రామ సభ



**ముత్తారం, జోర్దార్ ప్రతినిధి:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ జీ రామ్ జీపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బోర్లు,పాఠశాల వాటర్ ట్యాంక్,వ్యక్తిగత ఇంకుడు గుంతల ఏర్పాటు,రైతుల వద్ద కొనుగోలు కేంద్రానికి భూమి కేటాయింపు,గ్రామ దేవతల ఆలయాలకు హద్దుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.

అలాగే గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్‌స్టేషన్ సాంక్షన్ పేరును మార్చే అంశంపైనా చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి,బండారి రవీందర్, ఏగుర్ల జ్యోతిరాజు, రామంచే స్వరూప రాజేష్, గ్రామ కార్యదర్శి నవ్య,ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**హసన్ పర్తి జోర్దార్ ప్రతినిధి:**హన్మకొండ మున్సిపాలిటీ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బండి రజినికుమార్, సంగాల విక్టరీబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రజినికుమార్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం మహిళా శక్తికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రజాకారులు, భూస్వాముల దౌర్జన్యాలను ఎదురించి అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.సంగాల విక్టరీబాబు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం,



సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దామోదర్, రఘు, శేషు, వీరేందర్, రాజేష్, ప్రశాంత్, కమలాకర్,రజక సంఘం సభ్యులు,పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు నేర్చుకోవడానికే ప్రాధాన్యం ఇవ్వాలి




**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:**ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శంకర్ అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్‌లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ ఇంజనీరింగ్ నూతన విద్యార్థుల ఆహ్వాన సభ శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఆన్‌లైన్‌లో కొత్త కంప్యూటర్ కోర్సులు, సర్టిఫికేషన్ కోర్సులు నేర్చుకోవాలన్నారు. చదవడం, రాయడం, నేర్చుకోవడంతో పాటు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలోని లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌లను వినియోగించుకుని సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించాలని కోరారు.

హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె. మధులత మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్య ఇంజనీరింగ్‌కు పునాదిగా నిలుస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌రావు, సమన్వయకర్తలు, అధ్యాపకులు శ్రవణ్,రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గద్వాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




**జోగుళాంబ గద్వాల జోర్దార్ ప్రతినిది:**ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గద్వాలలోని ప్రభుత్వ మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక ప్రాంతాలను విద్యార్థులు, యువత సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు.

పర్యాటక అభివృద్ధితో యువతకు ఉపాధి, స్థానిక వ్యాపారులకు అవకాశాలు పెరుగుతాయని ఎస్పీ తెలిపారు.

జిల్లాలో పర్యాటక మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, గద్వాల మెడికల్ కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామలింగేశ్వర గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత సంఘం 73వ వార్షిక మహాసభ




**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిది:**హుజురాబాద్ చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం లిమిటెడ్ 73వ వార్షిక మహాసభను శనివారం సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి చేనేత, జౌళిశాఖ కరీంనగర్ సహాయ సంచాలకులు జి. రాఘవరావు, అభివృద్ధి అధికారి ఎం.ఏ. హజార్ వహబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ నేతన్న భరోసా నగదు పెంపు, నేతన్న భద్రత పథకం, ఎక్స్‌గ్రేషియా, ఎల్ఐసీ పథకాలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికులకు గుర్తింపు, హెల్త్ కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన డిజైన్లతో నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసి అధిక కూలీలు పొందాలని హజార్ వహబ్ సూచించారు. కార్యక్రమంలో సుమారు 250 మంది పాల్గొన్నారు.

# వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికపై జిల్లా స్థాయి శిక్షణ





**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**మంథనిలోని జేఎన్‌టీయూలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ)పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం, శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టారు.జిల్లా పరిషత్ సీఈవో కె. నరేందర్, డీఆర్డీఓ కాళిందిని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఓ మల్లేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 13 మండలాలకు చెందిన ఎంపీడీఓలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, ఈసీలు, టీఏలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపకల్పన, వివిధ శాఖల సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా 'స్వచ్ఛత హి సేవా--2026'లో భాగంగా నాలుగు రకాల చెత్తను వేరు చేసి నిర్వహించడంపై అవగాహన కల్పించారు

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

## క్రీడా పోటీల ఏర్పాట్లపై ఆర్జీ-3 జీఎం పరిశీలన

**రామగుండం జోర్దార్ ప్రతినిధి:**రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రైతుల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, ఆమె ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.అనంతరం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణాన్ని జీఎం పరిశీలించారు. సెప్టెంబర్ 29, 30 తేదీల్లో వర్క్ పీపుల్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సింగరేణి కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, వివిధ ఏరియాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.





ఈ కార్యక్రమాల్లో ఎస్వోటుజీఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి రవికుమార్, సివిల్ డీజీఎం ఎస్.రవికుమార్, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయకర్త బుర్ల సదానందం, విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్థలాల కబ్జాపై ఫిర్యాదు

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**బెల్లంపల్లి పట్టణం నాల్గో వార్డు బెల్లంపల్లి బస్తీలో సింగరేణి స్థలాలను కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక కౌన్సిలర్ ఈట కమల సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన సింగరేణి ఎస్అండ్‌పీసీ అధికారులు నిర్మాణ పనులను నిలిపివేసి, కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఈట రాకేష్ మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన సింగరేణి స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యపై ఎమ్మెల్యే



దృష్టి సారించాలని, లేకపోతే ఆందోళన చేపడతామని తెలిపారు.

# 63 వేల లంచం తీసుకుంటూ సీడీపీఓ అరెస్ట్

**మెట్టుపల్లి జోర్దార్ ప్రతినిధి:**జగిత్యాల జిల్లా మెట్టుపల్లి సీడీపీఓ దారోజు పద్మను కరీంనగర్ ఏసీబీ ఇన్‌చార్జి డీఎస్పీ గొర్రె మధు ఆధ్వర్యంలో అధికారులు శనివారం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మెట్టుపల్లి పట్టణ సెక్టార్ పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో అనుకూలంగా వ్యవహరించేందుకు ఒక్కో కేంద్రం నుంచి నెలకు రూ.1,000 చొప్పున మూడు నెలలకు మొత్తం రూ.63,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. ఫిర్యాదుదారుడి నుంచి రూ.63,000 స్వీకరిస్తుండగా అధికారులు పట్టుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. పద్మను అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది. లంచం కోసం వేధింపులకు గురైతే



1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఏసీబీ సూచించింది.

## ముదిరాజ్ సంఘం డైరెక్టర్ గంట శ్రీనాథ్‌కు

## కాంగ్రెస్ నేతల ఘన సన్మానం



**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి ముదిరాజ్ సంఘం కు ఇటీవల జరిగిన ఎన్నికలలో గంట శ్రీనాథ్ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. శ్రీనాథు ను సన్మానించిన వారిలో హుజురాబాద్ పట్టణం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత, ఏఎంసి డైరెక్టర్ పానుగంటి కిరణ్ రెడ్డి, బీసీ సెల్ అసెంబ్లీ చైర్మన్ కుర్ర శ్రీనివాస్ గౌడ్, జూపాక సమ్మక్క సారమ్మ మాజీ చైర్మన్ దాసరి సదానందం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉట్ల రత్నాకర్ రెడ్డి, గంట కొమురయ్య, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు

## సహాయ పరికరాల గుర్తింపు శిబిరం



**వరంగల్ జోర్దార్ ప్రతినిధి:**దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ పరికరాలను గుర్తించేందుకు పాఠశాల విద్యాశాఖ--సమగ్ర శిక్ష, సంయుక్త ఆధ్వర్యంలో శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం గుర్తింపు, నిర్ధారణ శిబిరం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 149 మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. ప్రతినిధులు విద్యార్థుల దివ్యాంగత్వాన్ని పరిశీలించి, అవసరమైన పరికరాలను నిర్ధారించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆత్మవిశ్వాసంతో పిల్లలను ప్రోత్సహించాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సమ్మిళిత విద్య జిల్లా సమన్వయకులు డా. కె. శ్రీనివాస్, ప్రతినిధులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, అధికారులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు

## వై. సూర్యప్రకాశ్ రెడ్డి ఎంపిక



**వికారాబాద్ జోర్దార్ ప్రతినిధి:**మర్పల్లి మండలంలోని ఆదర్శ పాఠశాలలో పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వై. సూర్యప్రకాశ్ రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని, ప్రిన్సిపల్ సహకారంతో ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థుల్లో ఇంగ్లీష్‌పై ఆసక్తి పెంచేలా బోధిస్తానని సూర్యప్రకాశ్ రెడ్డి తెలిపారు. అవార్డుకు ఎంపికైన ఆయనను జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పీఆర్‌టీయూ, యూటీఎఫ్ నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహులు, శ్రీనివాస్, సునీల్, రవీందర్ పాల్గొన్నారు.

## చెల్పూర్‌లో వీరనారి చాకలి ఐలమ్మకు

## ఘన నివాళి



**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిది:** హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.

మహిళా చైతన్యం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.రజక సంఘం అధ్యక్షుడు గుడికందుల శివకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు గుడికందుల బాబు, గూడెల్లి సదానందం, రాకేష్, నగునూరి రవీం దర్, బండి శంకర్, మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పంజాల సదాన ందం, యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు

## జిల్లా స్థాయి క్రీడా పోటీలు





**హసన్‌పర్తి జోర్దార్ ప్రతినిధి:**హనుమకొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల క్రీడా పోటీలు శనివారం హసన్‌పర్తిలోని పిఎం శ్రీ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. భారతి దేవి అధ్యక్షత వహించగా, హసన్‌పర్తి మండల విద్యాధికారి ఎ. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. సునీతా రెడ్డి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయలక్ష్మి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ పి ఎం శ్రీ పాఠశాలల నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. వి. రామ్ మోహన్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీయడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం,శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడం, సామాజిక సంబంధాలను మెరుగుపరచడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించగా, తల్లి దండ్రులు వారిని ప్రోత్సహించారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీకి

## ఏఈ నియమించాలి

**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిది:**వడ్డేపల్లి మున్సిపాలిటీకి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)ను నియమించాలని కోరుతూ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన వేగవంతం చేసేందుకు ఏఈ నియామకం అవసరమని వారు తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, త్వరలో ఏఈని నియమించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ విజయ భాస్కర్, 10వ వార్డు కౌన్సిలర్ తిమ్మప్ప, నాగరాజు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే

## చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదల



**హసన్‌పర్తి జోర్దార్ ప్రతినిధి:**పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శనివారం హసన్‌పర్తిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, 0 నుంచి 2 సంవత్సరాల పిల్లల తల్లులకు మొదటి 1000 రోజుల ప్రణాళిక ప్రాముఖ్యత, ఉద్దేశాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం, సమతుల ఆహారం ఆవశ్యకతను వివరించారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు

## కె. రాధిక ఎంపిక



**వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:**మర్పల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల పీజీటీ సివిక్స్ ఉపాధ్యాయురాలు కె. రాధిక మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జి. ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తనను అవార్డుకు ఎంపిక చేసిన ప్రిన్సిపల్‌కు రాధిక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరింతగా సేవలందిస్తానన్నారు.

రాధికతో పాటు ఇతర ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ అశోక్, ఎంపీడీవో శాంత, పీఆర్‌టీయూ, యూటీఎఫ్ నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

## ఎన్టీపీసీ తెలంగాణ రెండో దశ పనులు ప్రారంభం

## యూనిట్-3 ప్రధాన ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**ఎన్టీపీసీ తెలంగాణ రెండో దశలో భాగంగా యూనిట్-3 ప్రధాన ప్లాంట్ నిర్మాణ పనులకు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంతో యూనిట్-3కు సంబంధించిన సివిల్ పనులు ప్రారంభమయ్యాయి.

రెండో దశ ప్రధాన ప్లాంట్ నిర్మాణ పనులను బీహెచ్‌ఈఎల్ (భెల్) సంస్థకు అప్పగించారు. ఇందులో భాగంగా ఒక్కో యూనిట్‌కు సంబంధించిన నిర్మాణ పనులను విడతలవారీగా చేపడుతున్నారు.

ఎన్టీపీసీ తెలంగాణ రెండో దశలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్-3, యూనిట్-4, యూనిట్-5లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మూడు యూనిట్లు అత్యాధునిక



సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మితమవుతున్నాయి.

యూనిట్-3 నిర్మాణ పనుల్లో భాగంగా టర్బైన్ జనరేటర్ ప్రధాన విద్యుత్ భవనం, బాయిలర్ పునాదులు, విద్యుత్ బూడిద వడపోత వ్యవస్థ (ఈఎస్‌పీ) నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ప్రధాన ప్లాంట్‌లో నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించేందుకు గాలి ఆధారిత శీతలీకరణ వ్యవస్థ (ఏసీసీ) సాంకేతికతను కూడా వినియోగించనున్నారు.

రెండో దశలోని మూడు యూనిట్లను దశలవారీగా అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2030 సెప్టెంబర్ నాటికి అన్ని యూనిట్ల విద్యుదుత్పత్తి ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించారు.

## 21 అంగన్‌వాడీ కేంద్రాలపై లంచం వసూళ్లు!

- **రూ.63 వేల లంచం తీసుకుంటూ మెట్‌పల్లి సీడీపీఓ ఏసీబీకి చిక్కిన వైనం**
- **మూడు నెలల లంచం ఒకేసారి వసూలు.. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ**

**(జగిత్యాల జోర్దార్ ప్రతినిధి)**అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో అనుకూలంగా వ్యవహరించేందుకు లంచం డిమాండ్ చేసిన మెట్‌పల్లి సీడీపీఓ దరోజు పద్మ ఏసీబీకి చిక్కారు. 21 అంగన్‌వాడీ కేంద్రాల నుంచి నెలకు ఒక్కో కేంద్రానికి రూ.1,000 చొప్పున మూడు నెలలకు సంబంధించిన రూ.63 వేల లంచాన్ని డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు శనివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ఏసీబీ వివరాల ప్రకారం.. మెట్‌పల్లి అర్బన్ మండల పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల సందర్భంగా ప్రతికూల వ్యాఖ్యలు చేయకుండా, అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు సీడీపీఓ లంచం డిమాండ్



చేశారు. మూడు నెలలకు సంబంధించి మొత్తం రూ.63 వేలు ఫిర్యాదుదారుడి నుంచి స్వీకరిస్తుండగా అధికారులు వలపన్ని పట్టుకున్నారు. కార్యాలయ ఆవరణ వెలుపల ఫిర్యాదుదారుడి నుంచి నేరుగా లంచం తీసుకున్నట్లు ఏసీబీ తెలిపింది. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, అరెస్టు చేశారు. అనంతరం కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించే ప్రక్రియ చేపట్టారు.

కేసు దర్యాప్తులో ఉందని, ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు ఏసీబీ వెల్లడించింది.

**లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి**

ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

ఆదివారం,
సెప్టెంబర్ 27 2026



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



- ఎమ్మెల్యే దొంతి
- రెండు డీఏలు ప్రకటించిన ప్రభుత్వానికి టీఎన్జీవోల కృతజ్ఞతలు

**(నర్సంపేట జోర్దార్ ప్రతినిధి)**ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రిని కలిసి తన వంతు కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి, ఉద్యోగులకు రెండు డీఏలు ప్రకటించడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరేలా పనిచేయాలని కోరారు.

జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గాజే వేణుగోపాల్ మాట్లాడుతూ, అన్ని రంగాల్లో వరంగల్ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉద్యోగులందరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం, గౌరవ అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్, నర్సంపేట యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమోహన్, మహేందర్, జిల్లా బాధ్యుడు చిరంజీవి, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మాచన రఘునందన్

- భాగస్వామ్య పింఛను పథకం రద్దు కోసం ప్రత్యేక పూజలు



భాగస్వామ్య పింఛను పథకం రద్దు కావాలన్న తమ అభిమతం నెరవేరాలని కోరుతూ.. పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ చెప్పారు.శనివారం నాడు ఆయన పాలకుర్తి ఆలయం లో..

సి పి ఎస్ రద్దు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. పాలకులు ఎప్పటికప్పుడు సి పి ఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారే తప్ప..ఆ తర్వాత "భాగస్వామ్య పింఛను పథకం రద్దు చేస్తాం అని హామీ ఇచ్చాశీ" అన్న విషయమే మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పెన్షన్ తో నే ఉద్యోగుల ఆర్థిక, సామాజిక భద్రత అన్న విషయం వారికి పట్టడం లేదని రఘునందన్ అన్నారు.దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు న్యూ పెన్షన్ స్కీమ్ వద్దు అని దైవాన్ని దీనంగా ప్రార్థిస్తున్నామని రఘునందన్ వివరించారు. పాలకులకు సి పి ఎస్ రద్దు చేసేలా..పాత పెన్షన్ పథకం ను పునఃరుద్దరించేలా బుద్ధి ప్రసాదించాలని కోరుతూ.. దేవుళ్ళకు,దేవతలకు పూజలు చేస్తున్నామని రఘునందన్ వివరించారు.

రఘునందన్ వెంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను వరంగల్ హంటర్ రోడ్డు, శాయంపేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, ధైర్యసాహసాలను పలువురు స్మరించుకున్నారు. ఆమె ఆశయాలు, స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉద్యమ కళాకారుడు రెడ్డి పోశం మృతి

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిది:**మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన ప్రముఖ జానపద కళాకారుడు రెడ్డి పోశం అనారోగ్యంతో మృతి చెందడం కళాకారుల బృందానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాన్ల మదూకర్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం ఆకేనపల్లి గ్రామానికి చెందిన పోశం ధూమ్ ధామ్ వేదికలపై తన పాటలతో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సేవలందించారని కొనియాడారు.

ఆయన మృతికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ సంతాపం తెలిపారు.



# మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**(నర్సంపేట జోర్దార్ ప్రతినిధి)**నర్సంపేట లోని స్థానిక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు "మానసిక ఆరోగ్యం – అవగాహన" అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, డాక్టర్ శ్రీలత ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ, విద్యార్థి దశలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో కీలకమైనదని తెలిపారు. నేటి వేగవంతమైన సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సమస్యలు, పరీక్షల భయం మరియు ఒత్తిడిని అధిగమించడానికి పలు సూచనలు




చేశారు.

సదస్సులోని ముఖ్య విషయాలు. చదువులో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజూ క్రమశిక్షణతో కూడిన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులు ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ, ఆత్మవిశ్వాసాన్ని మరియు సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కోరారు .మానసికంగా ఏవైనా సమస్యలు లేదా ఆందోళన అనిపిస్తే భయపడకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా కౌన్సెలర్ల దృష్టికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుముఖ పోరాట ధీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

## కొండా స్ఫూర్తితో బి.సి వాటా సాధించాలి

చరిత్ర పుటల్లో స్వయం కృషితో తన పేరును తనే లిఖించుకున్న ప్రజ్ఞాశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించి రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తి పొందారు. ఉద్యమాలే జీవితంగా బతికి, తెలంగాణ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న మహా నిష్ఠాగరిష్ఠుడు. ఆయన జీవితం నిజాం వ్యతిరేక పోరాటం, బి.సి ఉద్యమం, చేనేత సహకారోద్యమం, తెలంగాణ రైతాంగ పోరాటం, స్వాతంత్రోద్యమం, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమాలనే ఆరు ప్రజా ఉద్యమాలతో ముడిపడి ఉంది.



యువ కార్యకర్తగా నిజాంకు వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటనలో పాల్గొంటూనే గాంధేయ తత్వానికి కట్టుబడ్డారు. చేనేత కార్మికుల హక్కుల కోసం, వడ్రంగి, కంసాలి, కంచర, మేధర, బెస్త, కల్లుగీత కార్మికుల వంటి ఉత్పత్తి కులాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారు. బి.సి కులాలకు విద్య, ఆర్థిక సామర్థ్యం లేకుండా సాధికారత సాధ్యం కాదని గుర్తించి వృత్తుల బలోపేతానికి కృషి చేశారు.

1956, 1969, 1995, చివరి దశ తెలంగాణ ఉద్యమాల్లో పెద్ద దిక్కుగా నిలిచి ప్రజలలో ఆశలు చిగురింపజేశారు. 1952లో ఆసిఫాబాద్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, 23 ఏళ్లు ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్, మంత్రిగా సేవలందించారు. 1969 ఉద్యమానికి మద్దతుగా మంత్రి పదవికి, మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా రాజీవ్ గాంధీ వైఖరికి నిరసనగా కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. 2001లో టీఆర్ఎస్ ఏర్పాటుకు తన ఇంటినే కేంద్ర కార్యాలయంగా ఇచ్చారు, 96 ఏళ్ల వయసులో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేశారు.

1938 వందేమాతరం ఉద్యమంలో జైలు పాలై, న్యాయవాదిగా నిజాం వ్యతిరేక యోధులకు, చాకలి ఐలమ్మ వంటి వారికి న్యాయ సహాయం అందించారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించారు, 1947లో నిజాం నవాబుపై బాంబు దాడి బృందంలో పాల్గొన్నారు. 15 చేనేత కులాలను బి.సి జాబితాలో చేర్చడానికి కారణమయ్యారు. "ఆచార్య", "సహకార రత్న", "ఎమినెంట్ ఫ్రీడం ఫైటర్" అవార్డులు పొందారు.

1915 సెప్టెంబర్ 27న వాంకిడిలో జన్మించి 2012 సెప్టెంబర్ 21న 97 ఏళ్ల వయసులో మరణించిన బాపూజీ త్యాగశీలత నేటి తరానికి ఆదర్శం. కొండా స్ఫూర్తితో బి.సి కులగణన, చట్టసభల్లో బి.సి రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బి.సి కోటా, క్రిమీలేయర్ తొలగింపు, రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తివేత, న్యాయ విభాగంలో బి.సి రిజర్వేషన్ల కోసం పోరాడాలి.



(సెప్టెంబర్ 27 ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా)

సాయిని నరేందర్,
న్యాయవాది, రాజకీయ, సామాజిక విశ్లేషకులు,
9701916091

# డబ్బులిస్తే దత్తత నిబంధనలు పక్కకు తప్పుతాయా?

- యాదాద్రి ప్రత్యేక దత్తత సంస్థలో దత్తత వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు.. రూ.2 లక్షల లావాదేవీ జరిగిందా?
- కేంద్ర దత్తత వనరుల సంస్థ మార్గదర్శకాలు ఉల్లంఘించారా?
- జిల్లా సంక్షేమ శాఖ అధికారుల పాత్రపై సమగ్ర విచారణకు డిమాండ్

**(యాదాద్రి జోర్దార్ ప్రతినిధి)**యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రత్యేక దత్తత సంస్థ ద్వారా జరిగినట్లు చెబుతున్న ఓ బాలుడి దత్తత వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ, కేంద్ర దత్తత వనరుల సంస్థ మార్గదర్శకాలు, కమిటీ తీర్మానాలు అన్నీ పక్కనపెట్టి, డబ్బుల ప్రాతిపదికన బాలుడి దత్తత ప్రక్రియను మార్చేశారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సుమారు రూ.2 లక్షల వరకు డబ్బులు చేతులు మారినట్లు కార్యాలయ వర్గాల ద్వారా ఆరోపణలు వెలువడటంతో సంబంధిత అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

**వివరాల్లోకి వెళితే..**

గత జూన్--జూలై నెలల్లో హైదరాబాద్, విజయవాడకు చెందిన దంపతులు కేంద్ర దత్తత వనరుల సంస్థ వెబ్‌సైట్ ద్వారా నిబంధనల ప్రకారం దత్తత కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రత్యేక దత్తత సంస్థలో సంరక్షణలో ఉన్న ఓ బాలుడిని దత్తత తీసుకునేందుకు ఈ దంపతులు ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలో జిల్లా దత్తత కమిటీ విజయవాడ దంపతులకు బాలుడిని దత్తత ఇవ్వడానికి అంగీకరిస్తూ తీర్మానం చేసినట్లు, అందుకు సంబంధించిన వివరాలు కేంద్ర దత్తత వనరుల సంస్థ వెబ్‌సైట్‌లో కూడా నమోదైనట్లు సమాచారం.

**కమిటీ తీర్మానం ఒకరికి.. దత్తత మరొకరికి?**

ఇక్కడే అసలు వివాదం మొదలైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజయవాడ దంపతులకు బాలుడిని కేటాయించినట్లు అధికారిక ప్రక్రియ కొనసాగుతుండగా, హైదరాబాద్‌కు చెందిన దంపతులకు బాలుడిని ఇప్పిస్తామంటూ సంబంధిత అధికారి ఒకరు సంప్రదించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

దత్తత కోసం ఎదురుచూస్తున్న హైదరాబాద్ దంపతులను ఫోన్‌లో సంప్రదించి, బాలుడిని వారికి ఇప్పించేందుకు ఖర్చు అవుతుందని, సుమారు రూ.2 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుందని, ఆ మొత్తాన్ని జిల్లా సంక్షేమ అధికారి మరియు బాలల సంక్షేమ కమిటీకి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పినట్లు కార్యాలయ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

పిల్లల కోసం ఎదురుచూస్తున్న దంపతులు ఎంత ఖర్చయినా భరిస్తామని అంగీకరించి డబ్బులు అందజేసినట్లు కొందరు సిబ్బంది పేర్కొన్నట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారికంగా నిర్ధారణ జరగాల్సి ఉంది. డబ్బులు నిజంగా చేతులు మారాయా? ఎవరు తీసుకున్నారు? ఎవరికి అందజేశారు? అనే అంశాలపై స్వతంత్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

**కేంద్ర దత్తత వనరుల సంస్థ నిబంధనలను పక్కనపెట్టి దస్త్రాల మార్పులు చేశారా?**

కేంద్ర దత్తత వనరుల సంస్థ వెబ్‌సైట్‌లో విజయవాడ దంపతులకు బాలుడిని కేటాయించినట్లు వివరాలు ఉండగా, హైదరాబాద్ దంపతులకు దత్తత ప్రక్రియను అనుకూలంగా మార్చేందుకు సంబంధిత అధికారి దస్త్రాన్ని ముందుకు నడిపినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.జిల్లా సంక్షేమ అధికారిని తప్పుదోవ పట్టించి, బాలుడిని హైదరాబాద్ దంపతులకు అప్పగించేలా పత్రాలు సిద్ధం చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.అంతేకాకుండా, బాలుడికి హైదరాబాద్ దంపతులతో అనుబంధం ఏర్పడిందనే కారణంతో వారికే దత్తత ఇవ్వాలని కేంద్ర దత్తత వనరుల సంస్థకు లేఖ పంపినట్లు సమాచారం.ఒకవైపు కమిటీ తీర్మానం, మరోవైపు వెబ్‌సైట్‌లో ఉన్న కేటాయింపు వివరాలు ఉండగా, తదుపరి దత్తత ప్రక్రియ ఎలా మారింది? ఏ అధికారం ఆధారంగా మార్పులు చేశారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

**ఫిర్యాదుల వెనుక అసలు కథ ఏమిటి?**

ఈ వ్యవహారాన్ని గమనించిన బాల రక్షా భవన్‌కు చెందిన ఓ అధికారి దత్తత ప్రక్రియ కేంద్ర దత్తత వనరుల సంస్థ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉందని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అనంతరం దత్తత పొందిన దంపతులతో జిల్లా కలెక్టర్‌కు ఆరు పేజీల ఫిర్యాదు ఇప్పించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆ ఫిర్యాదులో బాల రక్షా భవన్ సమన్వయకర్త డబ్బులు అడుగుతున్నారని పేర్కొన్నట్లు సమాచారం.

**అయితే ఈ ఫిర్యాదు వెనుక వాస్తవాలు ఏమిటి?**

ఫిర్యాదు స్వచ్ఛందంగా చేశారా? ఎవరైనా ఒత్తిడి చేశారా? అసలు డబ్బుల లావాదేవీపై విచారణ జరగకుండా ఇతరులపై ఆరోపణలు మళ్లించే ప్రయత్నం జరిగిందా? అనే అంశాలపై కూడా అధికారులు విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

**కలెక్టర్, రాష్ట్ర అధికారులు, కేంద్ర దత్తత వనరుల సంస్థ తక్షణమే స్పందించాలి**

చిన్నారుల సంరక్షణ, దత్తత వంటి అత్యంత సున్నితమైన వ్యవహారాల్లో పారదర్శకత, చట్టబద్ధత అత్యంత కీలకం. డబ్బుల ప్రాతిపదికన దత్తత కేటాయింపులు మారుతున్నాయనే ఆరోపణలు నిజమైతే, అది తీవ్రంగా పరిగణించాల్సిన అంశం.కావున జిల్లా కలెక్టర్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, కేంద్ర దత్తత వనరుల సంస్థ అధికారులు తక్షణమే స్పందించి:

- సంబంధిత దత్తత దస్త్రాలు, కమిటీ తీర్మానాలు, కేంద్ర దత్తత వనరుల సంస్థ వెబ్‌సైట్ రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించాలి.
- విజయవాడ దంపతులకు కేటాయింపు జరిగిన తర్వాత హైదరాబాద్ దంపతులకు దత్తత ప్రక్రియ ఎలా మారిందో విచారించాలి.
- రూ.2 లక్షల లావాదేవీ ఆరోపణలపై సంబంధిత అధికారులు, కార్యాలయ సిబ్బందిని విచారించి వాస్తవాలు వెలికితీయాలి.
- ఫోన్ కాల్స్, సందేశాలు, దస్త్రాల కదలిక, అధికారిక లేఖలు, ఇతర సంబంధిత ఆధారాలను పరిశీలించాలి.
- విచారణను ప్రభావితం చేసే అవకాశం ఉన్న వ్యక్తులకు సంబంధం లేకుండా స్వతంత్ర అధికారులతో విచారణ జరిపించి, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

దత్తత అనేది వ్యాపారం కాదు.. చిన్నారుల భవిష్యత్తుతో ముడిపడిన బాధ్యత. నిబంధనల ప్రకారం దత్తత కోసం ఎదురుచూస్తున్న దంపతులకు న్యాయం జరగాలి. అదే సమయంలో బాలుడి సంక్షేమం, భద్రత, చట్టబద్ధమైన దత్తత ప్రక్రియకు ఎలాంటి భంగం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లాలోని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# ఇసుక మాఫియా దారుణం..

- ట్రాక్టర్‌తో తొక్కించడంతోనే మృతి చెందాడా..!
- చల్లూరులో కలకలం

**వీణవంక జోర్దార్ ప్రతినిధి:**వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంధి రఘుపతిరెడ్డి అలియాస్ రాజిరెడ్డి (40) రైతు వేదిక సమీపంలో జరిగిన ప్రమాదంలో



మృతి చెందాడు. అయితే ఇది సాధారణ రోడ్డు ప్రమాదం కాదని, ఇసుక అక్రమ రవాణాను వ్యతిరేకిస్తున్నందుకే ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేశారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుక అక్రమ రవాణాపై ప్రశ్నిస్తున్న రఘుపతిరెడ్డి ప్రమాదానికి గురై మృతి చెందాడు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ప్రమాదం ఎలా జరిగింది? ట్రాక్టర్ పాత్ర ఏమైనా ఉందా? లేక ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వాదనలు, పోలీసుల దర్యాప్తు వివరాలు వెలుగులోకి వస్తే ఘటన వెనుక అసలు కారణం స్పష్టమయ్యే అవకాశం ఉంది

# బెజ్జూర్‌లో ఘనంగా

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




(బెజ్జూర్ జోర్దార్ ప్రతినిధి) బెజ్జూర్ మండల కేంద్రంలో రజక చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని పలువురు స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామడుగుల రమేష్, శేఖర్ సత్యనారాయణ, రాములు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# వరంగల్ విద్యాశాఖలో నిబంధనలకు తిలోదకాలు?

- డీఈఓ కార్యాలయం చుట్టూ అక్రమ డెప్యూటేషన్ల ఆరోపణలు!
- బడుల్లో ఉండాల్సిన ఉపాధ్యాయులు కార్యాలయాల్లో ఎలా?
- పాఠశాలల్లో నమోదు కావాల్సిన ముఖహాజరు కార్యాలయంలో ఎందుకు?
- పేద విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోందంటూ విమర్శలు




(వరంగల్ జోర్దార్ నిఘా బ్యూరో:) పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో అమలవుతున్న విద్యా హక్కు నిబంధనలకు వరంగల్ జిల్లాలో విఘాతం కలుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థి--ఉపాధ్యాయ నిష్పత్తిని పరిగణనలోకి తీసుకోకుండా కొందరు ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు, కార్యాలయాలకు తాత్కాలిక విధుల పేరుతో పంపుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం తీరుపై ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ప్రధానోపాధ్యాయుల తాత్కాలిక విధులపై ప్రశ్నలు**

నిబంధనల ప్రకారం తాత్కాలిక విధులకు పంపే ప్రక్రియలో సంబంధిత అనుమతులు, అధికారిక ఉత్తర్వులు, పాఠశాలల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే నరక్కపేట ఎంపీపీఎస్‌కు చెందిన వేణుగోపాల్, సూరిపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన శ్రీనివాస్, ఊకల్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన నాగేశ్వర్ తదితరుల విషయంలో తాత్కాలిక విధుల వ్యవహారంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్న సమయంలో ఇతర చోట్ల విధులు కేటాయిస్తే విద్యార్థుల బోధనపై ప్రభావం పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పాఠశాలలో హాజరు.. కార్యాలయంలో నమోదా?**

మరోవైపు ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నమోదుపైనా పలు ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సంబంధిత ఉపాధ్యాయుల హాజరు వారి పాఠశాలల పరిధిలో నమోదుకావాల్సి ఉండగా, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో హాజరు నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలో విధులు నిర్వహించాల్సిన ఉపాధ్యాయుల హాజరు కార్యాలయంలో ఎలా నమోదవుతోంది?

దీనికి ఎవరి అనుమతి ఉంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ ఎక్కడ?**

విద్యాశాఖలో నిబంధనల అమలు, ఉపాధ్యాయుల విధుల పర్యవేక్షణకు బాధ్యులైన అధికారులు ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ తాత్కాలిక విధుల పేరుతో ఇతర ప్రాంతాలకు పంపడం వెనుక ఉన్న కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

జిల్లాలో జరుగుతున్న తాత్కాలిక విధుల కేటాయింపులు, హాజరు నమోదు విధానంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని విద్యారంగ వర్గాలు కోరుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

ఈ వ్యవహారంపై జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా కలెక్టర్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు అధికారికంగా స్పందించి నిబంధనల ప్రకారం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. అలాగే విద్యా హక్కు నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యారంగ వర్గాలు కోరుతున్నాయి.

# గౌడ బంధాలకు కొత్త వేదిక

## కరీంనగర్‌లో వధూవరుల పరిచయ సభ







కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి:కరీంనగర్ జిల్లా గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా గౌడ వధూవరుల పరిచయ వేదికను కరీంనగర్ సప్తగిరి కాలనీలోని మాచర్ల గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా గోపా అధ్యక్షుడు అమరగాని నర్సయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర గోపా అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునిక సమాజంలో కుటుంబ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వివాహం చేసుకోబోయే గౌడ యువతీ యువకులకు పరిచయ వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎలాంటి ఫీజులు లేకుండా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే ప్రథమమని తెలిపారు. వధూవరులు పరస్పరం ప్రత్యక్షంగా చూసుకుని, కుటుంబ సభ్యుల సమక్షంలో సంబంధాలు కుదుర్చుకోవడం ద్వారా వివాహ బంధాలు బలపడటంతో పాటు కుటుంబ వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు గోపా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మందికి పైగా హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్ గౌడ్, సీనియర్ నాయకుడు కోడూరి పరుశురాం గౌడ్, పరకాల మురళి గౌడ్, పార్వతీ నర్సయ్య గౌడ్, కోడూరు మహేందర్ గౌడ్, దూలం తిరుపతి గౌడ్, నేరెళ్ల నాగయ్య గౌడ్, కోడూరి అనిల్ గౌడ్, గడ్డమీది రాజేశం గౌడ్, గుండ మల్లయ్య గౌడ్, రంగు దేవేందర్ గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, గోపా కార్యవర్గ సభ్యులు, కె.ఆర్. గౌడ్స్ మ్యాట్రిమోనీ నిర్వాహకులు కన్నా సంతోష్ కుమార్ గౌడ్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల గోపా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలున్న కార్యదర్శికి అండ ఎవరు?

- మంత్రి అనుచరుడన్న పేరుతో పంచాయతీ కార్యదర్శిని కాపాడుతున్నారా?
- ఫిర్యాదులు అందినా విచారణ ఎందుకు లేదు?.. పెద్దపల్లి జిల్లా అధికారుల తీరుపై ఫిర్యాదుదారుల ప్రశ్నలు



(పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి)పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శిపై ఫిర్యాదులు అందినప్పటికీ సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సాగర్‌రావుపై వివిధ అంశాల్లో ఫిర్యాదులు అందినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై విచారణ, బాధ్యత నిర్ధారణలో జాప్యం ఎందుకు జరిగిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**నిధుల వినియోగంపై ఆరోపణలు**

వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి జనరల్ ఫండ్స్, కేంద్ర-రాష్ట్ర నిధులు, టీఎస్‌బీపాస్, ఇంటి పన్నుల ద్వారా వసూలైన మొత్తాలు, ఎన్నికల సమయంలో నామినేషన్‌కు సంబంధించిన రుసుములు తదితర పంచాయతీ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులో ఆరోపించారు. గ్రామసభ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు పాటించకుండానే కొన్ని తీర్మానాలు ఆమోదించారని, గృహ నిర్మాణానికి సంబంధించిన నిధుల వినియోగంపైనా అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

ఈ అంశాలపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి, కార్యదర్శి జారీ చేసిన చెక్కులు, తీర్మానాలు, చేపట్టిన పనులు, నిధుల లావాదేవీలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**ఫిర్యాదు తర్వాతే నిధులు జమ చేశారా?**

పంచాయతీ నిధుల వినియోగంపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ డీఎల్‌పీవో, డీపీవో స్థాయి అధికారులు వెంటనే విచారణ చేపట్టలేదని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. సుమారు మూడు నెలల అనంతరం ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తాన్ని పంచాయతీ ఖాతాలో తిరిగి జమ చేయించారని పేర్కొంటున్నారు.

అయితే నిధులు తిరిగి జమ చేయించడంతో వ్యవహారం ముగిసిపోతుందా? నిధుల వినియోగం నిబంధనలకు అనుగుణంగానే జరిగిందా? ఏ అధికారి బాధ్యత వహించాలి? అనే అంశాలపై సమగ్ర విచారణ ఎందుకు జరగలేదని ఫిర్యాదుదారు ప్రశ్నిస్తున్నారు.

**మంత్రి సోదరుడి పేరు ఎందుకు తెరపైకి?**

కార్యదర్శిపై వచ్చిన ఫిర్యాదుల విషయంలో రాజకీయ అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మంత్రి సోదరుడి పేరును ప్రస్తావిస్తూ కార్యదర్శిని అధికారులు కాపాడుతున్నారనే ఆరోపణలు ఫిర్యాదుదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత మంత్రి, ఆయన సోదరుడు లేదా జిల్లా అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది.

**సమగ్ర విచారణకు డిమాండ్**

పంచాయతీ నిధుల వినియోగంపై వచ్చిన ప్రతి ఆరోపణను రికార్డుల ఆధారంగా పరిశీలించాలని, గ్రామపంచాయతీ ఖాతాలు, చెక్కులు, తీర్మానాలు, పనుల వివరాలు, పన్నుల వసూళ్లు, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేయాలని ఫిర్యాదుదారు కోరుతున్నారు. విచారణను పారదర్శకంగా నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆయా షేర్ పాటకు సీపీ సజ్జనార్ డ్యాన్స్



తెలంగాణలో వినాయకుడి శోభాయాత్రలో ఓవైపు కేసీఆర్ పాటలు మార్మోగుతుంటే, మరోవైపు తెలంగాణతోపాటు ఏపీలో ది ప్యారడైజ్ సాంగ్స్ ఊపు ఊపేస్తున్నాయి. డీజేల కు అనుమతులు లేవని చెప్పినా.. వాటి మోత మాత్రం ఆగడం లేదు. ఓవైపు డీజేలపై ఆంక్షలు విధించిన పోలీసులే ఆ డీజేల్లో వస్తున్న పాటలకు స్టెప్పులేస్తున్నారు.నగర పర్యటనలను అన్వేషించండి.గణేశ్ శోభాయాత్రలో హైదరాబాద్ పోలీసులు డ్యాన్స్ చేసిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తుండగా.. తాజా గా మరో వీడియో కూడా చక్కర్లు కొడు తోంది. ఈ సారి ఏకంగా సీపీ సజ్జనార్ డీజే మోతకు చేయి కలిపారు. నగరంలో గణేశ్ నిమజ్జన ర్యాలీ సందర్భంగా ది ప్యారడైజ్ మూవీ నుంచి ఆయా షేర్ పాట ప్లే చేయగా.. సీపీ సజ్జనార్ పోలీసులు, ఇతర భద్రతా బలగాలతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

## ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ కె. రవిశంకర్






(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి) విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదవాలని ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ కె. రవిశంకర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అధ్యక్షతన డిగ్రీ విద్యార్థులకు గేట్, జామ్--2027 ప్రవేశ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. రవిశంకర్ గేట్, జామ్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. ఐఐఎస్‌సీ, ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులు తమ అంతర్గత ప్రతిభను, సమాచార వినిమయ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి విద్యాసంస్థలను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సైతం ప్రతిభను చాటుకుని అద్భుతమైన ఫలితాలు సాధించగలరని ప్రొఫెసర్ రవిశంకర్ ప్రోత్సహించారు. గేట్, జామ్ పరీక్షల ప్రశ్నాపత్ర విధానం, పాఠ్యాంశాలు, ప్రతికూల మార్కులు, మార్కుల గణన విధానం తదితర అంశాలను వివరించారు.

పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావడం, సమయపాలన పాటించడం, ప్రామాణిక పుస్తకాలను ఎంపిక చేసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

అనంతరం ప్రొఫెసర్ కె. రవిశంకర్‌ను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, విద్యా వ్యవహారాల సమన్వయకర్త డాక్టర్ కె. రాజేంద్రం, డాక్టర్ కె. గణేష్, డాక్టర్ మాధవి, డాక్టర్ శామల, ఉమాకిరణ్, డాక్టర్ రాజకుమార్, కిరణ్‌కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
ఆదివారం, సెప్టెంబర్ 27 2026



# న్యూజిలాండ్ టూర్‌కు టీమిండియా కెప్టెన్ ఛేంజ్.. గిల్ స్థానంలో శ్రేయస్.



వచ్చే అక్టోబర్ అలాగే నవంబర్ నెలలలో భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్ దేశంలో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా ఐదు టీ20లు, ఐదు వన్డేలు అలాగే రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ టూర్ షెడ్యూల్ చాలా టైట్?గా ఉండటంతో టీమిండియా మేనేజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యంగా వన్డే సిరీస్ ముగిసిన వెంటనే కేవలం మూడు రోజుల వ్యవధిలోనే టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుండటం ఆటగాళ్లపై తీవ్రమైన భారాన్ని మోపుతోంది. ఈ బిజీ క్యాలెండర్ కారణంగా జట్టు కూర్పులో మార్పులు చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. గిల్ స్థానంలో పగ్గాలు అందుకోనున్న శ్రేయస్వన్డే సిరీస్ చివరలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తోపాటు జస్‌ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, మహమ్మద్ సిరాజ్ వంటి స్టార్ ఆటగాళ్లు సిరీస్‌ను మధ్యలోనే విడిచిపెట్టే అవకాశం ఉంది. టెస్ట్ మ్యాచ్‌లకు ముందు న్యూజిలాండ్ పిచ్‌లపై తగినంత ప్రాక్టీస్ చేయడానికి ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఇలాంటి పరిస్థితులలో చివరి రెండు వన్డే మ్యాచ్‌లకు వైస్ కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. యంగ్ ప్లేయర్లతో కూడిన ఈ కీలక మ్యాచ్‌లలో అయ్యర్ కెప్టెన్సీ సామర్థ్యానికి అసలు పరీక్ష ఎదురుకానుంది.

కోచింగ్ సిబ్బందిలో కూడా మార్పులుకేవలం ఆటగాళ్లు మాత్రమే కాకుండా భారత జట్టు కోచింగ్ సిబ్బంది కూడా రెండుగా విడిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మూడో వన్డే ముగిసిన వెంటనే టెస్ట్ జట్టుతో కలిసి ప్రత్యేక శిక్షణకు వెళ్లనున్నారు. ఆయనతో పాటు కొద్దిమంది సహాయక కోచ్‌లు కూడా టెస్ట్ ప్రిపరేషన్ కోసం పయనం కానున్నారు. మిగిలిన కోచింగ్ స్టాఫ్ మాత్రం వన్డే సిరీస్ పూర్తిగా ముగిసే వరకు పరిమిత ఓవర్ల జట్టుతోనే కొనసాగనున్నారు. షెడ్యూల్ ఒత్తిడి కారణంగా మేనేజ్‌మెంట్ ఈ వినూత్న ప్రణాళికను అమలు చేయాలని భావిస్తోంది. టెస్ట్ సిరీస్ కోసం కఠిన సన్నాహాలభారత టెస్ట్ జట్టుకు తగిన సమయం దక్కాలనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కివీస్ గడ్డపై సవాల్‌తో కూడిన టెస్ట్ మ్యాచ్‌లలో రాణించాలంటే ముందుగా రెడ్ బాల్ క్రికెట్‌పై పూర్తి ఏకాగ్రత అవసరం. అందుకే కెప్టెన్ గిల్ స్వయంగా ముందే తగిన ప్రాక్టీస్ కోసం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ మొత్తం పరిణామాలు రాబోయే సిరీస్‌ను మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి.

## నిన్ను అందరూ ద్వేషిస్తారు.. కొడుకుకు వీరేంద్ర సెహ్వాగ్ షాకింగ్ సలహా




భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ తనదైన దూకుడుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన బాటలోనే ఆయన కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా క్రికెట్ ప్రపంచంలో అడుగుపెట్టి తన సత్తా చాటుతున్నాడు. జూనియర్ క్రికెట్ నుంచి అండర్-19 స్థాయికి ఎదిగిన ఆర్యవీర్, తాజాగా ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ సిరీస్‌లో మొత్తం 109 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా 100కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన తండ్రిని పోలిన దూకుడును ప్రదర్శించాడు.

తొలిసారిగా అంతర్జాతీయ స్థాయిలో ఆడు తున్న తన కుమారుడికి వీరేంద్ర సెహ్వాగ్ ఒక అత్యంత విలువైన సలహా ఇచ్చారట. మైదానంలో ఆడేటప్పుడు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని, కేవలం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలని సూచించారు. పెద్ద పెద్ద పరుగులు చేయాలనే ఆలోచనను పక్కనపెట్టి, కేవలం తన సహజమైన ఆటను ఆస్వాది ంచాలని చెప్పినట్లు సెహ్వాగ్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఒకవేళ నువ్వు కేవలం పరుగుల గురించే ఆలోచిస్తే ఒత్తిడి పెరిగి అనుకున్న విధంగా రాణించలేవని తన కొడుకుతో స్పష్టంగా చెప్పినట్లు ఆయన తెలిపారు. క్రికెటర్లుగా ఎదిగే క్రమంలో క్రీడాకారులు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని సెహ్వాగ్ తన కుమారుడికి నూరిపోశారు. "ప్రజలు నిన్ను ప్రేమిస్తారు, నీపై విమర్శలు గుప్పిస్తారు, చివరికి నిన్ను ద్వేషిస్తారు కూడా. కానీ నువ్వు వాటికి ఎలాంటి స్పందన ఇవ్వాల్సిన అవసరం లేదు" అని సెహ్వాగ్ ఆర్యవీర్‌కు హితవు పలికారు. ఇతరులు నీ గురించి ఏమనుకుం టున్నారనే దానికంటే, నీ ఆటతీరు మెరుగుపరు చుకోవడంపైనే పూర్తి దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి నచ్చింది వాళ్ళు మాట్లాడనివ్వాలని, నువ్వు మాత్రం నీ ప్రాక్టీస్, ఆటపైనే శ్రద్ధ పెట్టాలని కొడుకును ప్రోత్సహించారుతండ్రి చెప్పిన మాటలను ఆర్యవీర్ సెహ్వాగ్ ఎంతో సీరియస్‌గా తీసుకుని మైదానంలో అద్భుతంగా రాణించాడని వీరేంద్ర సెహ్వాగ్ సంతోషం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆర్యవీర్ జట్టుకు మంచి ఆరంభాలను అందించాడు. హాఫ్ సెంచరీ చేజారినప్పటికీ చివరి మ్యాచ్‌లో 47 పరుగులతో రాణించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. తండ్రి ఇచ్చిన మానసిక స్థైర్యం, సలహాలే తన కొడుకును మైదానంలో నిలకడగా ఆడేలా చేస్తున్నాయని సెహ్వాగ్ గర్వంగా తెలిపారు.

## ఒకే మ్యాచ్‌లో 500 పరుగులు, 4 క్యాచ్‌లు, 1 వికెట్.. సచిన్ రికార్డు సమం చేసిన సౌతాఫ్రికా ఆల్‌రౌండర్




సౌతాఫ్రికా యువ ఆల్‌రౌండర్ మార్కో జాన్సెన్ ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించారు. కేవలం బ్యాటింగ్, బౌలింగ్‌తోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టిన ఆయన, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న అరుదైన రికార్డును సమం చేశారు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మార్కో జాన్సెన్?, ప్రపంచ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన ఐదో ఆటగాడిగా, సౌతాఫ్రికా తరఫున తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కారు. ఒక వన్డే మ్యాచ్‌లో 50కి పైగా పరుగులు సాధించడంతో పాటు, కనీసం 1 వికెట్ పడగొట్టి, సరిగ్గా 4 క్యాచ్‌లు అందుకోవడం అంత సులువైన విషయం కాదు. ఇంతకుముందు ఈ అరుదైన ఫీట్‌ను మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 1998లో పాకిస్థాన్‌పై సాధించారు. ఆ తర్వాత యూనిస్ ఖాన్, మైకేల్ క్లార్క్, మార్నస్ లబుషేన్ వంటి దిగ్గజాలు ఈ జాబితాలో చేరారు. ఇప్పుడు తాజాగా ఆస్ట్రేలియాపై 75 పరుగులు చేసి, 1 వికెట్ తీసి, 4 క్యాచ్‌లు పట్టిన మార్కో జాన్సెన్? ఆ క్లబ్‌లో ఐదో ఆటగాడిగా తన పేరును లిఖించుకున్నారు. ఈ మ్యాచ్లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టు మ్యాథ్యూ బ్రీట్జ్‌కే అద్భుతమైన సెంచరీ (106 బంతుల్లో 106 పరుగులు) సహాయంతో నిర్ణీత ఓవర్లలో 297 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో మార్కో జాన్సెన్? సైతం అద్భుతంగా ఆడి 75 కీలక పరుగులు చేసి బ్రీట్జ్‌కేతో కలిసి ఆరో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఈ జోడీ సౌతాఫ్రికా జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించడంలో ప్రధాన పాత్ర పోషించింది. 298 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ మిచెల్ మార్ష్ (60 పరుగులు), ట్రావిస్ హెడ్ (36 పరుగులు) కలిసి అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ఒక దశలో ఆసీస్ జట్టు సులభంగా గెలిచేలా కనిపించింది. అయితే సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ తన మాయాజాలంతో ఆసీస్ బ్యాటర్లను కోలుకోలేని దెబ్బతీశాడు. వరుస వికెట్లు పడగొట్టి ఒత్తిడి పెంచడంతో ఆస్ట్రేలియా జట్టు కేవలం 230 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో సౌతాఫ్రికా అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది.

# బంగారం కొనాలనుకునేవారికి అలర్ట్..



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు దిగి వస్తున్నాయి. ఇటీవల భారీగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు.. ప్రస్తుతం దిగి వస్తున్నాయి. పెరుగుతున్న ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణ ఆందోళనలు బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. ఈరోజు సెప్టెంబర్ 16న ఈ రెండు లోహాల ధరలు తగ్గాయి. మంగళవారం వీజీశ ఎక్స్ఛేంజ్‌లో బంగారం, వెండి ధరలు తగ్గాయి. అక్టోబర్ 5, 2026 గడువు తేదీ గల గోల్డ్ ఫ్యూచర్స్, రూ.494 (0.33%) తగ్గి, 10 గ్రాములకు రూ.1,50,736 వద్ద ట్రేడ్ అయ్యాయి. ట్రేడింగ్ సమయంలో, బంగారం కనిష్టంగా రూ.1,50,650 మరియు గరిష్టంగా రూ.1,51,553 ను తాకింది. ఇదిలా ఉండగా, డిసెంబర్ 4, 2026 గడువు తేదీ గల సిల్వర్ ఫ్యూచర్స్, కిలోకు రూ. 2,31,202 వద్ద 0.64% లేదా రూ. 1,488 మేర తగ్గి ట్రేడవుతున్నాయి. బులియన్ మార్కెట్‌లో స్పష్టమైన అమ్మకాల ఒత్తిడి, సిల్వర్ ఇంట్రాడే శ్రేణి రూ. 2,30,816 , రూ. 2,32,546 మధ్య కొనసాగింది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు: ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది. ఇతర రాష్ట్రాల్లో..

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,310 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,540, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,15,020 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,14,870 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముకు రూ.153,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,390, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,18,090 వద్ద కొనసాగుతోంది.

ఇక వెండి విషయానికొస్తే..రూ.2,44,900 వద్ద ట్రేడవుతోంది.

## 20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?



భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

**భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత**

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.

అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

**ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు**

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

**రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం**

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

**ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి**

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

**ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి**

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా

## అక్టోబర్ 1లోపు కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సిలిండర్ల సరఫరా బంద్..!



ఇంట్లో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు వాడుతున్న వారికి బిగ్ అలర్ట్. గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారు ఆధార్ ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు అక్టోబర్ 1 వరకు మాత్రమే గడువు ఉంది. అప్పటిలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్యాస్ సబ్సిడీ కట్ అయ్యే అవకాశముంది. అలాగే గ్యాస్ బుకింగ్‌లో కూడా సమస్యలు ఎదుర్కొనే అవకాశముంది. గ్యాస్ ఈకేవైసీని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉండదని, సిలిండర్ల సరఫరా కూడా ఆగిపోతుందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు క్లారిటీ ఇచ్చాయి. గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందా..? ఈకేవైసీ పూర్తి చేయనివారికి గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోతుందనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టతిచ్చాయి. పెట్రోలియం మంత్రిత్వశాఖ నుంచి అలాంటి ఆదేశాలు ఏమీ రాలేదని చెబుతున్నాయి. ఆధార్ కేవైసీ పూర్తి చేయకపోతే గ్యాస్ సబ్సిడీ నిలిచిపోతుందని అంటున్నాయి. ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందే రూ.300 సబ్సిడీ నిలిచిపోతుందని హెచ్చరిస్తున్నాయి. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు కేంద్రం ఈకేవైసీని తీసుకొచ్చింది. ఒకే వ్యక్తి రెండు కనెక్షన్లను ఉపయోగిస్తుండటం, మరణించినవారి పేర్లపై సబ్సిడీని పొందుతుండటం వంటి వాటిని అరికట్టేందుకు ఈ ప్రక్రియను తప్పనిసరి చేసింది. డొమెస్టిక్ వినియోగదారులే కాకుండా సాధారణ నాన్ సబ్సిడీ సిలిండర్లు వాడేవారు కూడా కేవైసీ పూర్తి చేయాలి. ఇక కమర్షియల్ సిలిండర్లు వాడేవారికి ఆధార్ ఈకేవైసీ అవసరం లేదు. అయితే గృహ సిలిండర్ల వినియోగదారులు గ్యాస్ కేవైసీ పూర్తి చేయడానికి గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే ఉండి ఆన్ లైన్ ద్వారా కేవైసీ పూర్తి చేయవచ్చు. ఇండేన్ గ్యాస్ వినియోగదారులు ఇండియన్ ఆయిల్ వన్, హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు హెచ్‌పీ గ్యాస్, భారత్ గ్యాస్ వినియోగదారులు భారత్ గ్యాస్ యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని కేవైసీ ప్రాసెస్ పూర్తి చేయవచ్చు. ఆధార్ ఆర్డీ యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఫేస్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. మొబైల్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్ ఇందుకు అవసరం. ఇక ఆఫ్ లైన్ విధానంలో గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి మీ ఆధార్ ,గ్యాస్ పాస్ బుక్ అందించి కేవైసీ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఇక గ్యాస్ డెలివరీ చేయడానికి వచ్చే డెలివరీ బాయ్ దగ్గర ఉండే బయోమెట్రిక్ మెషీన్ ద్వారా కూడా కేవైసీ పూర్తి చేయవచ్చు. ఇలా మూడు విధాలుగా ఆధార్ కేవైసీ పూర్తి



## యాక్షన్ సీన్స్‌తో దుమ్మురేపిన రష్మిక మందన్న.. మెంటలెక్కిస్తున్న మైసా టీజర్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనలోని నటనను మరో కోణంలో ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. దాదాపు షూటింగ్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.ఏం పాటరా బాబు..! యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న సాంగ్.. విన్నకొద్దీ వినాలనిపించేలా ఉందిగామైసాలో రష్మిక ఇంతకుముందెన్నడూ కనిపించని రీతిలో సరికొత్త అవతారంలో దర్శనమిచ్చారు. గిరిజన గోండు మహిళ పాత్రలో ఆమె పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునేలా కనిపించారు. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, యాక్షన్ సన్నివేశాల్లోనూ తనదైన శైలిలో మెప్పించనున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. తన తండ్రి కోసం, తన వాళ్ల కోసం పోరాడే మహిళగా రష్మిక పాత్రను తీర్చిదిద్దినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. కష్టకాలంలో తన ప్రజల కోసం ఆమె చేసే పోరాటమే కథలో కీలకాంశంగా ఉండబోతున్నట్లు కనిపిస్తోంది.తెలుగు సినిమా దెబ్బకు కన్నీళ్లు పెట్టుకుంటున్న నార్త్ ఆడియన్స్.. ఓటీటీలో దూసుకుపోతున్న మూవీటీజర్ ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలతో నిండిపోయింది. అడవులు, గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగే కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను తెరకెక్కించిన తీరు ఆకట్టుకుంటోంది. రష్మిక పాత్రలోని మాస్ షేడ్స్, యాక్షన్ సీన్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇక టీజర్‌లో జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యాక్షన్ సన్నివేశాలకు తగ్గట్టుగా ఆయన అందించిన మ్యూజిక్ టీజర్‌కు మరింత ఇంపాక్ట్ తీసుకొచ్చింది. సినిమాటోగ్రఫీ, విజువల్స్ కూడా కథకు తగ్గట్టుగా కనిపిస్తున్నాయి. కొత్త తరహా యాక్షన్ థ్రిల్లర్‌గా 'మైసా' విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న 'మైసా'లో ర్తోంది. కష్టకాలంలో తన ప్రజల కోసం ఆమె చేసే పోరాటమే కథలో కీలకాంశంగా ఉండబోతున్నట్లు కనిపిస్తోంది.తెలుగు సినిమా దెబ్బకు కన్నీళ్లు పెట్టుకుంటున్న నార్త్ ఆడియన్స్.. ఓటీటీలో దూసుకుపోతున్న మూవీటీజర్ ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలతో నిండిపోయింది. అడవులు, గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగే కథకు తగ్గట్టుగా విజువల్స్‌ను తెరకెక్కించిన తీరు ఆకట్టుకుంటోంది. రష్మిక పాత్రలోని మాస్ షేడ్స్, యాక్షన్ సీన్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇక టీజర్‌లో జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతరష్మిక పాత్ర ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. టీజర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రష్మిక కెరీర్‌లో మరో డిఫరెంట్ మూవీగా 'మైసా' నిలుస్తుందా? గిరిజన మహిళగా ఆమె పాత్ర ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో తెలియాలంటే నవంబర్ 27 వరకు వేచి చూడాల్సిందే.

హైదరాబాద్ లో గణేశుడి శోభాయాత్ర అత్యంత వైభవోపేతంగా జరుగుతోంది. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గణేశుడికి వీడ్కోలు పలికారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి.కాగా సామాన్య జనాలతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ గణేషుడి శోభాయాత్రలో భాగమయ్యారు. ఈ క్రమంలోనే ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ ఖైరతాబాద్ మహాగణేశుడిని దర్శించుకుంది. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసింది.కాగా సామాన్య జనాలతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ గణేషుడి శోభాయాత్రలో భాగమయ్యారు. ఈ క్రమంలోనే ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ ఖైరతాబాద్ మహాగణేశుడిని దర్శించుకుంది. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసింది. అనంతరం ఖైరతాబాద్ మహా గణేశుడి దర్శనానికి సంబంధించిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది పాయల్. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకోవడం ఇదే మొదటిసారి అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చిందీ అందాల తార.

అనంతరం ఖైరతాబాద్ మహా గణేశుడి దర్శనానికి సంబంధించిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది పాయల్. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకోవడం ఇదే మొదటిసారి అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చిందీ అందాల తార. పాయల్ రాధాకృష్ణ షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. కాగా ఈ ఫొటోల్లో ట్రెడిషినల్ దుస్తుల్లో చాలా అందంగా కనిపించింది పాయల్. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.పాయల్ రాధాకృష్ణ షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. కాగా ఈ ఫొటోల్లో ట్రెడిషినల్ దుస్తుల్లో చాలా అందంగా కనిపించింది పాయల్. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక పాయల్ రాధాకృష్ణ విషయానికి వస్తే.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిందీ అందాల తార. ఆ తర్వాత కన్నడ, తమిళం భాషల్లో కొన్ని సినిమాలు చేసింది. ఇక తెలుగులో తరగతి దాటి, అలా నిన్ను చేరి, ప్రసన్నవదనం, నీలి మేఘశ్యామ, చౌర్య పాఠం, పాపం ప్రతాప్, మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్ తదితర సినిమాల్లో నటించిందీ ముద్దుగుమ్మ.ఇక పాయల్ రాధాకృష్ణ విషయానికి వస్తే.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిందీ అందాల తార. ఆ తర్వాత కన్నడ, తమిళం భాషల్లో కొన్ని సినిమాలు చేసింది. ఇక తెలుగులో తరగతి దాటి, అలా నిన్ను చేరి, ప్రసన్నవదనం, నీలి మేఘశ్యామ, చౌర్య పాఠం, పాపం ప్రతాప్, మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్ తదితర సినిమాల్లో నటించిందీ ముద్దుగుమ్మ. ప్రస్తుతం పాయల్ రాధాకృష్ణ చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. కాగా ఈ ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళం, కన్నడ భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. అలాగే వెబ్ సిరీసుల్లోనూ సత్తా చాటుతోంది.

## మొదటి సారి ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకున్నటాలీవుడ్ హీరోయిన్.







## బిగ్ బాస్ ఇంట్లో ట్విస్టుల మీద ట్విస్టులు.. అపూర్వ ఎంట్రీతో షాలినీ ముఖం మారిపోయిందే

బిగ్ బాస్ హౌస్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే. ఒకరిని ఇంట్లోకి తీసుకురావాలని కంటెస్టెంట్లు అనుకోకపోయినా.. అదే వ్యక్తిని బిగ్ బాస్ అనూహ్యంగా హౌస్‌లోకి తీసుకొస్తే పరిస్థితులు ఎలా మారతాయో తాజా ఎపిసోడ్‌లో చూస్తే అర్థమవుతుంది. ముఖ్యంగా అపూర్వ ఎంట్రీతో ఇంటి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆ తర్వాత జరిగిన టాస్కులు, వాదనలు, కెప్టెన్సీ పోటీ.. ఇలా ఎపిసోడ్ మొత్తం ఆసక్తికరంగా సాగింది. కంటెస్టెంట్ల ఓటింగ్‌లో తక్కువ ఓట్లు రావడంతో అపూర్వ ఇంట్లోకి రాకపోవచ్చని అనుకున్న సమయంలో బిగ్ బాస్ ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు. మీ అందరికీ టెన్షన్ ఇవ్వడానికే అపూర్వను తీసుకొస్తున్నాను అంటూ ఆమెను హౌస్‌లోకి పంపించాడు. అపూర్వ ఇంట్లోకి వచ్చిన వెంటనే ముఖేష్, రోహిత్‌తో డ్యాన్స్ చేయించాడు. రోహిత్, అపూర్వ కలిసి స్టెప్పులు వేస్తుండగా షాలినీ కిచెన్ నుంచి వారిని గమనించింది. మరోవైపు శ్రిష్టి, షాలినీ ఇద్దరూ సుధీర్ గురించి డిస్కషన్ పెట్టారు.ఇదిలా ఉంటే అపూర్వ సెలబ్రిటీ గ్యాంగ్‌తో కలిసి భోజనం చేయగా.. మరోవైపు అగ్ని పరీక్ష టీమ్ సభ్యులు కూడా కలిసి కూర్చుని తింటూ కనిపించారు. అపూర్వకు, నీకు ఏదో సమస్య ఉన్నట్టుగా ఇంట్లో కొందరు మాట్లాడుకుంటున్నారని రోహిత్.. షాలినీతో మాట్లాడాడు. తాను అపూర్వతో మాట్లాడేందుకు ప్రయత్నించినా ఆమె రియాక్ట్ అవ్వలేదని షాలినీ చెప్పింది. ముఖేష్ అయితే అపూర్వ ఇంట్లోకి రావొద్దంటూ కెమెరాల ముందే మాట్లాడాడని ఆమె గుర్తు చేసింది. అయితే ఇప్పుడు ఆమె ఇంట్లోకి వచ్చిన తర్వాత అతని ప్రవర్తన మరోలా ఉందని చెప్పింది. అదే సమయంలో త్రిగుణ్ కూడా అక్కడికి వచ్చి.. అసలు షాలినీ, అపూర్వ మధ్య ఏమైనా సమస్య ఉందా అని అడిగాడు. తనకు ఎలాంటి సమస్య లేదని షాలినీ స్పష్టం చేసింది.మరోవైపు నరేష్ నిద్రపోవడాన్ని బిగ్ బాస్ గమనించాడు. దీంతో అతడికి పనిష్మెంట్ విధించారు. ఈ శిక్షలో భాగంగా ఝూన్సీ చెప్పడంతో గుంజీలు తీశాడు నరేష్. ఇక హౌస్‌లో మరో ఆసక్తికరమైన పోటీ జరిగింది. మిథిలేష్, రామకృష్ణలకు సమానమైన ఓట్లు రావడంతో.. ఇద్దరిలో ఎవరు ఇంట్లోకి అడుగుపెట్టాలో నిర్ణయించేందుకు బిగ్ బాస్ టాస్క్ ఇచ్చాడు. ఇద్దరికీ టైర్లకు సంబంధించిన టాస్క్

## 'ది ప్యారడైజ్' సినిమాకు నెగెటివ్ రివ్యూలు



'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత హీరో నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా 'ది ప్యారడైజ్'. పీరియాడికల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయిక. కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, సంపూర్ణేష్ బాబు, రాఘవ్ జుయేల్, సోనాలి కులకర్ణి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గురువారం (సెప్టెంబర్ 24) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు భారీ కలెక్షన్లు వచ్చాయి. మొదటి రోజే రూ. 88 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ది ప్యారడైజ్ సినిమాకు చాలా మంది నెగెటివ్ రివ్యూలు ఇచ్చారు. సోషల్ మీడియాలోనూ ఈ చిత్రంపై ట్రోల్స్ వస్తున్నాయి. ఇప్పుడు వీటిపై హీరో నాని స్వయంగా స్పందించాడు. ది ప్యారడైజ్ సినిమాపై వస్తోన్న ట్రోల్స్ నెగిటివిటీ గురించి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు.'ది ప్యారడైజ్'సినిమా పై మీ అభిప్రాయాలు, స్పందన అన్నింటినీ చూశా. మీరు చూపించిన ప్రేమతో పాటు, సరదా ట్రోల్స్‌ను కూడా స్వీకరిస్తున్నా. దీనిని తమ సినిమాగా ప్రేక్షకులు స్వీకరించిన తీరు నా హృదయానికి హత్తుకుంది. అదే సమయంలో సినీ విమర్శకులు, రివ్యూవర్లు ఎత్తి చూపిన పొరపాట్లు, లోటుపాట్లను పరిగణనలోకి తీసుకుంటాను. మీ అందరికీ కృతజ్ఞతలు. మీకు ప్రత్యేకమైన అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో రక్తం, చెమట చిందించి ది ప్యారడైజ్ సినిమాను తీర్చిదిద్దాం. మీరు దీన్ని సంబరంగా చేసుకోవచ్చు. విమర్శించవచ్చు. సినిమాపై మీరు



## అప్పట్లో కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్.. సంఘవి ఇప్పుడు ఎలా ఉన్నారో చూశారా.?

90వ దశకం తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎన్నో అందమైన జ్ఞాపకాలను మిగిల్చింది. అప్పట్లో హీరోలతో పాటు హీరోయిన్లకూ మంచి ప్రాధాన్యం ఉండేది. సౌందర్య, రమ్యకృష్ణ, రంభ, సంఘవి వంటి కథానాయికలు తమ అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా అప్పటి యువతలో సంఘవికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. కర్ణాటకలోని మైసూరుకు చెందిన సంఘవి అసలు పేరు కావ్య రమేష్. 1993లో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె.. దక్షిణాది భాషల్లో వరుస సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు.దాదాపు 15 ఏళ్ల కెరీర్‌లో 80కి పైగా సినిమాల్లో నటించిన సంఘవి.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులను అలరించారు. అందులో తెలుగులోనే 38 సినిమాలు ఉన్నట్లు పలు సినీ డేటాబేస్‌లు పేర్కొంటున్నాయి. 1993లో 'కొక్కరకో' అనే తెలుగు సినిమాతో సంఘవి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అదే ఏడాది తమిళంలో 'అమరావతి' సినిమాలో అజిత్ కుమార్ సరసన నటించే అవకాశం దక్కింది. 'అమరావతి' అజిత్ హీరోగా నటించిన తొలి చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.దాదాపు 15 ఏళ్ల కెరీర్‌లో 80కి పైగా సినిమాల్లో నటించిన సంఘవి.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులను అలరించారు. అందులో తెలుగులోనే 38 సినిమాలు ఉన్నట్లు పలు సినీ డేటాబేస్‌లు పేర్కొంటున్నాయి. 1993లో 'కొక్కరకో' అనే తెలుగు సినిమాతో సంఘవి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అదే ఏడాది తమిళంలో 'అమరావతి' సినిమాలో అజిత్ కుమార్ సరసన నటించే అవకాశం దక్కింది. 'అమరావతి' అజిత్ హీరోగా నటించిన తొలి చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఆ తర్వాత విజయ్ సరసన 'రసిగన్'లో నటించడంతో తమిళ ప్రేక్షకుల్లోనూ సంఘవికి మంచి గుర్తింపు వచ్చింది. అక్కడి నుంచి తమిళంతో పాటు కన్నడ, మలయాళ సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంటూ దక్షిణాది హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సంఘవి. 1995లో శ్రీకాంత్ హీరోగా వచ్చిన తాజ్‌మహల్ సంఘవి కెరీర్‌లో కీలకమైన మలుపుగా నిలిచింది. ముప్పలనేని శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సంఘవి ముఖ్యమైన పాత్రలో కనిపించారు. ఈ సినిమా విజయంతో తెలుగులో ఆమెకు వరుస అవకాశాలు రావడం మొదలైంది. ఆ తర్వాత విజయ్ సరసన 'రసిగన్'లో నటించడంతో తమిళ ప్రేక్షకుల్లోనూ సంఘవికి మంచి గుర్తింపు వచ్చింది. అక్కడి నుంచి తమిళంతో పాటు కన్నడ, మలయాళ సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంటూ దక్షిణాది హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సంఘవి. 1995లో శ్రీకాంత్ హీరోగా వచ్చిన తాజ్‌మహల్ సంఘవి కెరీర్‌లో కీలకమైన మలుపుగా నిలిచింది. ముప్పలనేని శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సంఘవి ముఖ్యమైన పాత్రలో కనిపించారు. ఈ సినిమా విజయంతో తెలుగులో ఆమెకు వరుస అవకాశాలు రావడం మొదలైంది. ఆ తర్వాత నాయుడుగారి కుటుంబం, సరదా బుల్లోడు, ప్రియమైన శ్రీవారు, అబ్బాయిగారి పెళ్లి, పట్టుకోండి చూద్దాం వంటి సినిమాల్లో నటిస్తూ టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారిపోయారు.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224